
ఖైరతాబాద్ రాజ్‌దూత్ చౌరస్తాలో పతాకావిష్కరణ చేస్తున్న ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, నాయకులు


శ్రీనగర్‌కాలనీలో జెండాను ఎగురవేస్తున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్


సనత్‌నగర్ బస్టాప్ వద్ద ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, కార్పొరేటర్ కొలను లక్ష్మీ బాల్‌రెడ్డి, బాల్‌రెడ్డి, ఖలీల్, సురేష్ గౌడ్


మధురానగర్ కాలనీలో జాతీయ జెండాను ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి, తదితరులు


రాష్ట్ర బీసీ కమిషన్ కార్యాలయంలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు, తదితరులు

త్రివర్ణ శోభితం

78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని గురువారం ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, సనత్‌నగర్ నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. వాడవాడలా జాతీయ జెండా రెపరెపలాడింది. ఖైరతాబాద్, బోరబండ, పంజాగుట్ట, బేగంపేట, వెంగళ్‌రావునగర్, యూసుఫ్‌గూడ, రహ్మత్‌నగర్, వెంకటేశ్వరనగర్ కాలనీ, ఎర్రగడ్డ, సనత్‌నగర్, జూబ్లీహిల్స్ తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ, వివిధ పార్టీలు, విద్యాసంస్థలు, ప్రైవేట్ సంస్థలు, వివిధ సంఘాల కార్యాలయాల వద్ద, వివిధ చౌరస్తాల వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, జెండా వందనం సమర్పించారు. ఖైరతాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే దానం నాగేందర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, కార్పొరేటర్లు పి విజయారెడ్డి, మన్నె కవితారెడ్డి, వెల్దండ వెంకటేష్, సంగీతా యాదవ్ పలు ప్రాంతాల్లో వేర్వేరుగా జెండా ఎగురవేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, కార్పొరేటర్లు దేదీప్యరావు, రాజ్‌కుమార్ పటేల్, సీఎన్‌రెడ్డి, బాబాఫసీయుద్దీన్, బీజేపీ నాయకులు లంకల దీపక్‌రెడ్డి, కుంభాల గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

- అమీర్‌పేట్/పంజాగుట్ట/బేగంపేట/ఎర్రగడ్డ/ యూసుఫ్‌గూడ/బోరబండ/ బంజారాహిల్స్/ఖైరతాబాద్/ వెంగళరావునగర్/ సనత్‌నగర్


గౌతంనగర్‌లో జెండాను ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి


సింగాడిబస్తీలో జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి తదితరులు


జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ క్లబ్‌లో జెండాను ఎగురవేస్తున్న ప్రధాన కార్యదర్శి కిలారు రాజేష్ చిత్రంలో అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి తదితరులు


ఖైరతాబాద్ విద్యుత్ సౌధ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఇంధన శాఖ ముఖ్యకార్యదర్శి, తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో ఎండీ సందీప్ కుమార్ సుల్తానియా, ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సి.శ్రీనివాస రావు పాల్గొన్నారు.


జాతీయ జెండాను ఎగురవేసి, వందన సమర్పణ చేస్తున్న వెంగళరావు నగర్‌కాలనీ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు తదితరులు


వెంగళరావునగర్ కాలనీలో 200 అడుగుల భారీ త్రివర్ణ పతాకంతో ర్యాలీ నిర్వహిస్తున్న కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ స్వచ్ఛంద సంస్థ జాతీయ కార్యదర్శి డాక్టర్ పీవీ.రవిశేఖర్‌రెడ్డి, తదితరులు


ఫిలింనగర్ హౌసింగ్ సొసైటీ ఆవరణలో జెండాను ఆవిష్కరిస్తున్న అధ్యక్షుడు జి.ఆదిశేషగిరిరావు, కార్యదర్శి కాజా సూర్యనారాయణ


ఫిలింనగర్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్


సంజయ్‌గాంధీనగర్ కమ్యూనిటీహాల్ వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న కాలనీవాసులు, చిన్నారులు


జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ బాబా


ఓల్డ్ సీబీఐ క్వార్టర్స్ బ్రైట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పతాకావిష్కరణ చేసిన కార్పొరేటర్ విజయారెడ్డి


కళ్యాణ్ నగర్ చౌరస్తాలో జెండాను ఆవిష్కరిస్తున్న జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్, సత్యనారాయణ, త్రివిక్రమ్, విద్యాసాగర్, మూర్తి, నరసింహారావు తదితరులు


హైమావతి నగర్‌లో జండాను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ అజారుద్దీన్, తదితరులు


రాజీవ్‌నగర్ చౌరస్తాలో జెండాను ఆవిష్కరిస్తున్న బీజేపీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఇన్‌చార్జి దీపక్‌రెడ్డి, నాయకులు


వెంగళరావునగర్‌లోని నలందవిద్యాసంస్థల ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడుతున్న విద్యాసంస్థల చైర్మన్ మంతెన శ్రీనివాస్ రాజా


పాటిగడ్డలో జెండా ఆవిష్కరణలో కార్పొరేటర్ మహేశ్వరి


బచ్‌పన్ అకాడమిక్ హైట్స్‌లో డైరెక్టర్లు మురళీధర్‌రెడ్డి, ఇందులతారెడ్డి, ప్రిన్సిపాల్ ఆట్లూరి లక్ష్మి తదితరులు


నిమ్స్‌లో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప తదితరులు


ప్రెస్‌క్లబ్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎల్.వేణుగోపాలనాయుడు, చిత్రంలో ఉపాధ్యక్షుడు శ్రీకాంతరావు, సంయుక్త కార్యదర్శులు రమేష్ వైట్ల, హరిప్రసాద్, కోశాధికారి రాజేష్, కార్యవర్గ సభ్యులు



సనత్‌నగర్ హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో ఉన్న శివాలయంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా స్వామికి ప్రత్యేక అలంకరణ

- సనత్‌నగర్


వేడుకలో ఉపాధ్యాయులు, విద్యార్థులు


మధురానగర్‌లోని శ్రీసాయిరామ్ గార్డెన్స్ అసోసియేషన్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ సైనిక అధికారులు బ్రహ్మారెడ్డి, భాస్కర్‌రావు, హార్ట్ సర్జన్ డాక్టర్ జ్ఞాన శేఖర్ అసోసియేషన్ సభ్యులు


ఖైరతాబాద్‌లోని ఆర్టీఏ కార్యాలయంలో గురువారం జాతీయ జెండాను జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రమేష్ ఆవిష్కరించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హోంగార్డులకు మెడల్స్ అందజేశారు.

నిమ్స్ వెల్‌నెస్ కేంద్రం ఇన్‌చార్జికి అరుదైన గుర్తింపు

బంజారాహిల్స్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రి ఇంటిగ్రేటెడ్ వెల్‌నెస్ సెంటర్ ఇన్‌చార్జి, మీడియా ఇన్‌చార్జి అనుగంటి సత్యాగౌడ్‌కు అరుదైన గుర్తింపు దక్కింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్‌దురిశెట్టి చేతుల మీదుగా పురస్కారాన్ని, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.


కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నుంచి పురస్కారం అందుకుంటున్న నిమ్స్ మీడియా ఇన్‌చార్జి సత్యగౌడ్


పీసీబీ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను సభ్య కార్యదర్శి రవి ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీసీబీ చీఫ్ ఇంజనీర్ బి.రఘు, ఉన్నతాధికారులు సత్యనారాయణ, ప్రసన్న కుమార్, ప్రసాద్, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.


జూబ్లీహిల్స్ డా.బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో రిజిస్ట్రార్ ప్రొ.ఇ.సుధారాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం డైరెక్టర్స్ ప్రొ.వడ్డాణం శ్రీనివాస్, ప్రొ.ఆనంద్ పవార్, ప్రొ.గుంటి రవి, ఉద్యోగ సంఘాల నాయకులు మహేష్ గౌడ్, ఎండీ హబీబుద్దీన్ పాల్గొన్నారు.


ఎల్లారెడ్డిగూడ రేడియంట్ హైస్కూల్‌లో జరిగిన వేడుకల్లో సీనియర్ పోలీసు అధికారి ఎం.రాజ్‌గోపాల్, ప్రిన్సిపాల్ షేక్ షరీఫ్


తిరంగా మార్చ్ నిర్వహిస్తున్న ఐఐఎంసీ విద్యార్థులు

ఖైరతాబాద్: ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్(ఐఐఎంసీ) ఆధ్వర్యంలో తిరంగా మార్చ్ నిర్వహించారు. లక్డీకాపూల్‌లోని కళాశాల నుంచి సచివాలయం మీదుగా నెక్లెస్ రోడ్ వరకు ఈ ర్యాలీ జరిగింది. ఇందులో కళాశాల చైర్మన్ విశ్వనాథం, పూర్వ ప్రిన్సిపాల్ పూర్ణచందర్, ప్రిన్సిపాల్ కూర రఘువీర్, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు సత్యనారాయణ, రామకృష్ణ, అధికారి వసంత్‌కుమార్ పాల్గొన్నారు.


వేడుకలో శ్లోక స్కూల్ విద్యార్థులు, నిర్వాహకులు

శ్లోక స్కూల్‌లో స్వాతంత్ర్య వేడుకలు

హైదరాబాద్‌సిటీ: మణికొండలోని శ్లోక ది స్కూల్‌లో గురువారం స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలడైరెక్టర్ వెంకట్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు దేశ భవిష్యత్‌కు పునాదిలాంటి వారన్నారు. కష్టపడి చదివితే జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకుంటారని సూచించారు. విద్యార్థుల సాంస్కతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం భవాని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు మెమెంటో ఇస్తున్న స్కూల్ ప్రతినిధులు


ఖైరతాబాద్ టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండా వందనం చేస్తున్న సీఎండీ ముషారఫ్ ఫరూఖి


ఎర్రమంజిల్‌లోని జలసౌధలోని నీటిపారుదల శాఖ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఈఎన్‌సీ నాగేందర్‌రావు, సీఈ మోహన్ కుమార్, చీఫ్ ఇంజనీర్లు అంజద్ హుస్సేన్, శ్రీదేవి, ప్రమీల, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

149 మంది విద్యార్థులకు రూ. 8.14 లక్షల చెక్కుల పంపిణీ

వెంగళరావునగర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని మధురానగర్ సంక్షేమ సమితి మాజీ ప్రధానకార్యదర్శి విజయవాణి అన్నారు. సమితి ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో చదివి అత్యధిక మార్కులు సాధించిన పేద విద్యార్థులకు అల్లూరి సీతారామరాజు, ప్రొఫెసర్ జయశంకర్ అక్షరజ్యోతి పథకం కింద ఈ సంవత్సరం మొత్తం 149 మంది విద్యార్థులకు రూ.8.14 లక్షల ఉపకార వేతనాలను చెక్కుల రూపంలో అందజేశారు. అందులో పలువురు దాతలు రూ.3.45 లక్షలను తమ వంతుగా ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు ఎం.ప్రతాప్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి కోడె సాంబశివరావు, కోశాధికారి సుగుణ, సంయుక్త కార్యదర్శి హనుమంతరావు, రాజేంద్రప్రసాద్, ప్రముఖ పారిశ్రామికవేత్త దేవిరెడ్డి నాగార్జున రెడ్డి, కాలనీ వాసులు, దాతలు, తదితరులు పాల్గొన్నారు.


ఉపకారవేతనాలను అందుకున్న విద్యార్థులు

కారు ఢీకొని నిజాం కళాశాల విద్యార్థి మృతి

ఖైరతాబాద్,ఆగస్టు15 (ఆంధ్రజ్యోతి): తినేందుకు ఆహార పదార్థాలను కొనుగోలు చేసేందుకు హాస్టల్ నుంచి బయటకు వచ్చిన నిజాం హాస్టల్‌కు చెందిన ఓ విద్యార్థికారు ఢీకొనడంతో మృతిచెందాడు. కేసు విచారణలో జాప్యం చేస్తున్నారంటూ విద్యార్థులు, కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు. ఎస్‌ఐ సురేష్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... వరంగల్ సోమన్‌పల్లి మండలం చిట్యాలకు చెందిన మారపల్లి వంశీ(24) నిజాం కళాశాలలో ఎంఏ చదువుతూ స్థానిక నిజాంకళాశాల హాస్టల్‌లో ఉంటున్నాడు. బుధవారం రాత్రి తినేందుకు ఏమైనా తీసుకొస్తానని స్నేహితులతో చెప్పి, బయటకు వెళ్లిన వంశీని ఐ10 కారు(ఏపీ28 సీఈ 5654) ఢీకొంది. తలకు, ఛాతీపై తీవ్ర గాయాలకు గురైన వంశీని స్థానిక అపోలో ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి అర్ధరాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, అతడి స్నేహితులు నిందితులను పట్టుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రమాదం అనంతరం అక్కడి నుంచి పారిపోయిన కారు డ్రైవర్, మరో వ్యక్తి పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయారు. కేసు విచారణలో జాప్యం చేస్తున్నారంటూ విద్యార్థులు, మృతుడి కుటుంబ సభ్యులు సైఫాబాద్ పోలీస్‌స్టేషన్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. తమకు ప్రమాదంపై ఫిర్యాదు ఆలస్యంగా అందినా, వెంటనే కేసు నమోదు చేశామని పోలీసులు తెలుపుతున్నారు. పోలీసులు విద్యార్థులను, విద్యార్థి సంఘాల ప్రతినిధులను శాంతింపజేశారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని గురువారం రాత్రి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ప్రమాదంపై సీసీ కెమెరాల సహాయంతో విచారిస్తామని ఎస్‌ఐ సురేష్‌రెడ్డి తెలిపారు.

తాజ్‌కృష్ణాలో మొదలైన సూత్ర ఎగ్జిబిషన్

బంజారాహిల్స్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): రాబోయే పండుగల సీజన్, ప్రతి ఒక్కరూ స్పెషల్‌గా కనిపించాలని కోరుకుంటారు. సంప్రదాయం మేళవిస్తూనే ఫ్యాషనబుల్‌గా ఉండాలని భావిస్తారు. ఈ తరుణంలో ఫ్యాషన్ ప్రియుల కోసం బంజారాహిల్స్ తాజ్ కృష్ణలో సూత్ర ఎగ్జిబిషన్ గురువారం మొదలైంది. ప్రదర్శనలో విస్తృత శ్రేణిలో దుస్తులు, ఆభరణాలు, ఉపకరణాలు, సౌందర్య ఉత్పత్తులు, సౌందర్య సాధనాలు, అందుబాటులో ఉన్నాయి. ముంబై, ఢిల్లీ, కోల్కతా, జైపూర్, పూణే, ఇండోర్, రాయ్పూర్, అహ్మదాబాద్, బెంగళూరు, భోపాల్, సూరత్, పాట్నా, కొలాపూర్, బెంగుళూరు తదితర నగరాలకు చెందిన చేనేత కార్మికులు, డిజైనర్లు రూపొందించిన లైఫ్ స్టైయిల్ ఉత్పత్తులతో పాటు ఓరట్, బాలాజీ పెరల్స్, సిద్- వాణి, ఇపా చికంకారి, ఆయుష్ వారి హేండ్ లూమ్, ట్రెండ్స్, క్రియేటివ్ హబ్, లక్ష్మీ జ్యుయలరీ, స్టయిల్ మోర్, ఓం జగదాంబ, స్టయిలేర, మీ గ్లామ్ వరల్డ్, సూరిహ కలెక్షన్సను అందుబాటులో ఉంచారు. ఈ ప్రదర్శన ఈ నెల 17 వరకు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.


ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న నిర్వాహకులు, మోడళ్లు

18న పద్మశాలీ సంఘం ఎన్నికలు

పంజాగుట్ట, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలీ సామాజిక వర్గం అభివృద్ధి కోసం చివరి వరకు పనిచేస్తానని రాష్ట్ర అధ్యక్ష పదవికి పోటీచేస్తున్న బూర మల్లేశం అన్నారు. ఈ నెల 18న రాష్ట్ర వ్యాప్తంగా పద్మశాలీ సంఘం అధ్యక్ష ఎన్నికలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మొత్తం 48,381 మంది ఓటర్లు ఈ నెల 18న తమ ఓటు హక్కును వినియోగించుకొనున్నారని తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 వరకు ఓటింగ్ జరుగుతుందని, అదేరోజు బ్యాలెట్ బాక్స్‌లు ఎల్బీనగర్‌లోని కర్నాటి గార్డెన్స్ కు తరలించి, 19న కౌంటింగ్ జరిపి అదే రోజు ఫలితాలు విడుదల చేస్తారని పేర్కొన్నారు. తనను అధ్యక్షుడిగా గెలిపిస్తే నిరంతరం పద్మశాలీల అభివృద్ధికి పాటుపడుతున్న తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీనియర్ పాత్రికేయుడు అంకం మురళీధర్,హర్షగోవింద్,తదితరులు పాల్గొన్నారు.

'విద్యుత్ సంస్థల్లో అన్ని కేటగిరీల్లో ఉద్యోగోన్నతులు కల్పించాలి'

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సంస్థల్లో ఉద్యోగోన్నతుల అంశంపై రెండు రోజులుగా ఉత్కంఠ నెలకొంది. పదేళ్లుగా ఉద్యోగోన్నతులు లేకుండా పనిచేస్తున్నా పైస్థాయి అధికారులకు మాత్రమే ముందు ఉద్యోగోన్నతులు ఇస్తారనే ప్రచారం నేపథ్యంలో గురువారం ఖైరతాబాద్‌లోని విద్యుత్ సౌధ, టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయాలకు విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ల(ఏఈ)తో పాటు ఉద్యోగులు పెద్దసంఖ్యలో చేరుకున్నారు. రెండు రోజులుగా విద్యుత్ ఉద్యోగుల ఉద్యోగోన్నతుల ప్రకటన వెలువడుతుందనే ప్రచారంతో అసోషియేషన్లు, యూనియన్ల నేతలు విద్యుత్ కార్యాలయాల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. విద్యుత్ సంస్థల్లో అన్ని కేటగిరీల ఉద్యోగులకు ఒకే సారిఉద్యోగోన్నతులు కల్పించాలని లేదంటే ఆందోళనకు దిగుతామని ఏఈల అసోషియేషన్ నేతలు హెచ్చరించారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల్లో 130 మంది అసిస్టెంట్ ఇంజనీర్లకు 15 ఏళ్లుగా పదోన్నతులు లేవని, జెన్‌కో, ట్రాన్స్‌కో, ఎన్పీడీసీఎల్ సంస్థల్లో వందల మంది ఏఈలు 10-12 ఏళ్లుగా ఉద్యోగోన్నతులు లేకుండా పనిచేస్తున్నారని ఇంజనీర్లు ఆందోళన వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇప్పటికే ఉద్యోగోన్నతుల అంశాన్ని పరిష్కరించాలని సీఎండీలను ఆదేశించారని, అయినా కొంతమంది ఉద్యోగోన్నతుల అంశాన్ని వివాదస్పదం చేసే దిశగా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.


సీతాఫల్‌మండి చౌరస్తాలో జెండా వందనం చేస్తున్న ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షుడు జగదీశ్వరరావు


మారేడుపల్లిలోని తన నివాసం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్


సీతాఫల్‌మండి క్యాంపు కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్, కార్పొరేటర్లు సామల హేమ, సునీత


లాల్‌బజార్‌లోని మహాకాళి దేవాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్ నియోజకవర్గాల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయగీతం ఆలపించారు. సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పలుచోట్ల జాతీయ జెండాలను ఆవిష్కరించారు. దేశ సమగ్రతను, సమైక్యతను కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పలు ప్రాంతాల్లో 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగఫలంతోనే స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ దేశ కీర్తి పతాకాన్ని ప్రపంచ వేదికలపై నిలపాలని ఆకాంక్షించారు.

సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్ జోన్ బృందం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి)


బెల్సన్ తాజ్ లేన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి


మహాకాళి ఏసీపీ సర్దార్ సింగ్‌కు సేవా పతకాన్ని అందజేస్తున్న ఉత్తర మండల డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్


శ్రీనివాసనగర్‌లో జరిగిన వేడుకల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్యకిషన్‌రెడ్డి, బీజేపీ ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి తదితరులు


అడ్డగుట్టకు చెందిన తిరంగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2200 మీటర్ల జాతీయ జెండాతో అడ్డగుట్ట నుంచి తుకారాంగేట్, ఈస్ట్‌మారేడుపల్లి పరిసర ప్రాంతాల మీదుగా ర్యాలీ నిర్వహించారు.


సీతాఫల్‌మండిలో జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి, బండాచంద్రారెడ్డి తదితరులు


విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న కంటోన్మెంట్ సీఈఓ మధుకర్ నాయక్


రసూల్‌పురాలో జెండాను ఆవిష్కరిస్తున్న బోయినపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ శ్రీనివాస్


బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి


సంజీవయ్యనగర్‌కాలనీలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న రామకృష్ణ తదితరులు


స్వాతంత్ర్య దినోత్సవం, జంపన ప్రతాప్ పుట్టినరోజును పురస్కరించుకొని బోయిన్‌పల్లిలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం జంపన ప్రతాప్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న వివిధ పార్టీల నాయకులు


మైలార్‌గడ్డ పద్మావతి అపార్ట్‌మెంట్‌లో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు, జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకుడు రాజేష్


రసూల్‌పురాలో జెండాను ఆవిష్కరిస్తున్న కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు సాద కేశవరెడ్డి


మెట్టుగూడలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సామాజిక వేత్త ర్యాల రాజేందర్‌యాదవ్, శ్రీను, ప్రకాష్, రవి, శరత్ తదితరులు


మెట్టుగూడలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ రాసూరి సునీత


కంటోన్మెంట్ 6వ వార్డులో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న బోర్డు మాజీ సభ్యుడు బీఆర్ఎస్ నాయకుడు పాండుయాదవ్ తదితరులు


స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో కస్తూర్బా గాంధీ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల డాక్టర్ రాజశ్రీ, ఎన్‌సీసీ మేజర్ జయసుధ, లెక్చరర్స్


సికింద్రాబాద్ సివిల్ కోర్టులో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వసంత్ కుమార్


పెద్ద కమేలలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు శ్యామ్ కుమార్


సికింద్రాబాద్ సోమసుందరం వీధిలోని విశ్వకర్మ సంఘ భవనంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రకాష్


రాణిగంజ్ చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ చీర సుచిత్ర తదితరులు


కళాసీగూడలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ కార్పొరేటర్ ఆతెల్లి అరుణ శ్రీనివాస్ గౌడ్


రాష్ట్రపతి నిలయంలో నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి


మధురానగర్‌కాలనీపార్కులో ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

పార్కులు, జిమ్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

● ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

బౌద్ధనగర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యానికి ఉపయోగపడే పార్కులు, జిమ్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ అన్నారు. గురువారం సీతాఫల్‌మండి డివిజన్ మధురానగర్‌కాలనీ పార్కులో సుమారు రూ. 27 లక్షలతో ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్‌ను కార్పొరేటర్ సామల హేమతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మారావుగౌడ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గంలో సుమారు రూ.70 లక్షలతో పార్కులు, కాలనీల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. వ్యాయామం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని, పార్కులతో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుందన్నారు. త్వరలో అన్నిపార్కుల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మధురానగర్‌కాలనీ అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్, నాయకులు శైలేందర్, శ్రీకాంత్‌రెడ్డి, సుంకు రామచందర్, రాజు, అశోక్, బెజ్జింకిరాజేష్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య


మృతుడు హిమ తేజ

మారేడుపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మారేడుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ వెంటకేష్ తెలిపిన వివరాల ప్రకారం... మారేడుపల్లి లక్ష్మీనగర్‌కు చెందిన హిమ తేజ(19) అనే యువకుడు గురువారం తెల్లవారు జామున ఇంటో తల్లిదండ్రులు నిద్రిస్తున్న సమయంలో మరో గదిలో ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కొన్ని రోజుల క్రితం మెకానిక్‌గా పనిచేస్తూ మద్యానికి బానిసయ్యాడని పోలీసులు తెలిపారు. వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఇన్‌స్పెక్టర్ నాగరాజు

నేరాల అదుపునకు ప్రత్యేక కృషి

● ఇన్‌స్పెక్టర్ నాగరాజు

తిరుమలగిరి ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఒక్క సీసీ కెమెరా వంద పోలీసులతో సమానం అని మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి అంటుండే వారు అని తిరుమలగిరి పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుమలగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎల్‌బీకాలనీలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కమ్యూనిటీ హాల్‌లో ఎల్‌బీ కాలనీ వెల్ఫేర్ సొసైటీ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఇన్‌స్పెక్టర్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాలను అదుపు చేయడానికి దొంగతనాలు జరగకుండా చూడడానికి సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. సీసీ కెమెరాల ద్వారా నేరాలు చేసిన వ్యక్తులను తొందరగా గుర్తించవచ్చని అన్నారు. కాలనీ వాసులు స్వయంగా సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని కితాబిచ్చారు. కార్యక్రమంలో ఎల్‌బీకాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ఎన్.డీ.నరేందర్, ప్రధాన కార్యదర్శి బి.తులసీ రాజన్, ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, వెంకటరమణ, ప్రతాప్, డేవిడ్, దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

కారు ఢీకొని విద్యార్థి మృతి

ఖైరతాబాద్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కారు ఢీకొని విద్యార్థి మృతి చెందాడు. వరంగల్ సోమన్‌పల్లి మండలం, చిట్యాలకు చెందిన మారపల్లి వంశీ(24) నిజాం కళాశాలలో ఎంఏ చదువుతూ హాస్టల్‌లో ఉంటున్నాడు. బుధవారం రాత్రి ఆహార పదార్థాల కోసం బయటకు వెళ్లిన అతడిని కారు ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన వంశీని స్థానికంగా ఉన్న అపోలో ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అదేరోజు అర్ధరాత్రి మృతిచెందాడు.

ప్రమాదం జరిగిన వెంటనే పారిపోయిన కారు డ్రైవర్, మరో వ్యక్తి సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయారు. ప్రమాదానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని వంశీ కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. పోలీసులు సర్దిచెప్పడంతో వారు శాంతించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నో ఉద్యమాల్లో ఓయూ కీలక భూమిక

● ఆర్ట్స్ కళాశాల ఎదుట స్వాతంత్ర్య వేడుకల్లో దానకిశోర్

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): వందేమాతర ఉద్యమం, క్విట్ ఇండియా లాంటి ఎన్నో ఉద్యమాల్లో ఓయూ కీలక భూమిక పోషించిందని మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి, వర్సిటీ ఇన్‌చార్జి వైస్ చాన్స్‌లర్ దానకిశోర్ అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఓయూలోని చారిత్రాత్మక ఆర్ట్స్ కళాశాల ఎదుట దానకిశోర్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞానం, దేశభక్తితో దేశ భవిష్యత్‌కు ప్రతి ఒక్కరం పునరంకితమవ్వాలన్నారు. మానవీయ విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడం ద్వారా దేశ నిర్మాణానికి నిరంతరం పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా ఇస్రో శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీలత, ప్రదీప్ కుమార్ హాజరవ్వగా.. రిజిస్ట్రార్ లక్ష్మీనారాయణ, ఓఎస్డీ రెడ్యానాయక్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ సయ్యదా తలత్ సుల్తానా, ఆయా ఫ్యాకల్టీల డీన్లు తదితరులు పాల్గొన్నారు.


శ్రీగిరి వేంకటేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పండితులు

శ్రీగిరి వేంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక పవిత్రోత్సవాలు

బౌద్ధనగర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్ మండి డివిజన్ శ్రీనివాస్‌నగర్‌లోని శ్రీగిరి ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక పవిత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. గురువారం ఆలయంలో వేదపండితులు మంత్రోచ్చారణ మధ్య అంకురార్పణ, వేదస్వస్తి, గణపతి హోమం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ నెల 17వ తేదీ శనివారం కలశాభిషేకం నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షుడు బసవరాజు శ్రీనివాస్, ఆలయ కార్యనిర్వహణాధికారి రాజేష్‌కుమార్ తెలిపారు.


తార్నాకలోని తన నివాసంలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి తదితరులు

ఘనంగా మోతె శోభన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

తార్నాక, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి గురువారం తార్నాకలోని తన నివాసంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మోతె శోభన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్ రెడ్డితో పాటు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, మినీ లారీ అసోసియేషన్ సభ్యులు, అభిమానులు ఆయన నివాసానికి భారీగా తరలివచ్చి పుష్పగుచ్ఛాలతో, శాలువాలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మోతె శోభన్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజాపాలనే ధ్యేయంగా తన కార్యచరణ కొనసాగుతుందన్నారు. జన్మదినం సందర్భంగా తనపై అభిమానంతో శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని, తన జీవితం ప్రజాసేవకే అంకితమని తెలిపారు.


సికింద్రాబాద్ క్లాసిక్ గార్డెన్‌లో గురువారం వింటేజ్ వాహనాల ప్రదర్శన నిర్వహించారు. వాహనాలను చూడటానికి పెద్ద సంఖ్యలో జనం వచ్చారు.